# పొ(ప)గమంచు సిత్రాలె

**కోణార్క్ ఎక్స్‌ప్రెస్ కోడెత్రాచులా పరుగుతీస్తోంది. అందులో కూర్చున్న రవిలోని ఆవేశం కూడా వరద గోదావరిలా పొంగి పొరలుతోంది. ఎప్పుడు గమ్యం చేరుకుంటానా ఎప్పుడు పగ తీర్చుకుంటానా అన్న ఆత్రుత అతనిని నిలువనీయటం లేదు.**

పసితనం నుంచి పెంచుకున్న పగ ఈ రోజు తీరబోతోంది. పగ చల్లారబోతోంది.

"కత్తిని కసితీరా తన తండ్రిని చంపిన దుర్మార్గుని గుండెలో దించాలి అప్పుడే నాకు మనశ్శాంతి, మా నాన్నకు ఆత్మశాంతి" అనుకున్నాడు కసిగా.

కక్ష తీర్చుకోటానికి తగిన వయసు రావటం, అమ్మ అనుమతి లభించటం జరగటంతో నేటికి ముహూర్తం కుదిరింది.


ఎనిమిదేళ్ళ వయస్సులో తన కళ్ళ ముందే జరిగిన దారుణ సంఘటన ప్రతిక్షణం తన కళ్ళ ముందు కనిపిస్తూనే వుంది. తన వయస్సుతో పాటే కక్ష పెరుగుతూనే వచ్చిందిగానీ మరుగు పడిపోలేదు.

అతని మనస్సును పసిగట్టినట్టు రైలు బండి తన వేగాన్ని మరింత పెంచింది.

వెనక్కి వాలి కళ్ళు మూసుకున్నాడు. మనస్సు గతాన్ని చూడ సాగింది.

* * *

రవి పేచీ పెట్టి తండ్రితో పాటు అడవికి వెళ్ళాడు. కోతుల్నీ, రకరకాల పక్షుల్నీ కుందేళ్ళనూ చూడటం అతనికి మహా సరదా.



## ఆత్మఘోష



పవిత్రభూమి ఈ భారతదేశం
పురాణ గాథలకు పుణ్యనిలయం
ఎందరో మహాఋషుల దివ్య చరిత్రం
అందరికీ అవి ఆదర్శప్రాయం
సహనానికి మారుపేరు పుణ్యవతులు
కాలగమనాన్ని శాసించిన పతివ్రతలు
భర్తలను దైవంగా భావించారు
ఆర్తితో అనురాగాన్ని ఆవిష్కరించారు
యుగాలు గడిచినా అవి
చిరస్మరణీయం
అనుభవాల గాథలు అనిర్వచనీయం
నేటి సగటు జీవిత సమరాంగణంలో
సమస్యల వలయంలో అభాగినుల
విలవిలలు
వరకట్న మరణాల
మారణహోమంలో
నేటి మహిళలు సమిధలై
రాలిపోయారు
కామకేళీ వినోదాల విష సంస్కృతిలో
నైతిక విలువలను విస్మరించారు
మద్యపానం మత్తులో మునిగిపోయి
మహిళల మానాన్ని కబళిస్తున్నారు
గతి తప్పిన జీవితాలతో
పోటీపడుతూ
వ్యభిచార వృత్తిని ప్రోత్సహిస్తున్నారు
మంచి చెడుల మధ్య నలిగిపోతున్న
మధ్యతరగతి మహిళల జీవితాలు
ఆర్థిక బాధలతో అలమటించే
జీవచ్ఛవాలు
చట్టాలు శాసనాలు అవి నీటి మీద
రాతలు
కట్టుకున్న ఆలినే కడతేర్చే కర్కోటకులు
పాతివ్రత్యాన్ని పరిహాశిస్తోంది ఈ
సమాజం
పతితలుగా మారిన వారి
ఆత్మఘోషలు
ఓర్పు సహధనం పతివ్రతలకు
కంఠాభరణాలు
గడపదాటిన పతితలకు సమాజ
బహిష్కరణలు

*- తంగెళ్ళ పాండురంగశర్మ*

అందుకే అప్పుడప్పుడూ తండ్రి కూడా అడవికి వస్తుంటాడు.

గుర్నాధానికి కొడుకంటే పంచప్రాణాలు. ఏదడిగినా కాదనలేడు.

గుర్నాధం వృక్షాలను పరిశీలిస్తూ నడుస్తున్నాడు. రాత్రికి రాత్రి చెట్లను మాయం చేసి వాటి మొదళ్ళను సైతం కనిపించకుండా మాయం చేయగల మేధావులున్నారు.

రవి శీతాకోక చిలుకల్ని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నాడు. ఓ జీపు వస్తూ వుండటాన్ని గమనించాడు గుర్నాధం. పై అధికారులై వుండొచ్చు అనుకున్నాడు. కానీ జీపు వచ్చి ఆగాక అందులోంచి దిగింది భుజంగం.

ఫారెస్టు కాంట్రాక్టరు.. పేరు తగ్గట్టు పాములాంటివాడు. తన అడ్డదారులకు అడ్డు పడే నిజాయితీ ఫారెస్టు అధికారుల్ని కాటువేసి హతమార్చిన విషనాగు కోట్లు సంపాదించాడు. నోట్లు విరజిమ్ముతూ ఎన్నో కేసుల్ని సునాయాసంగా తప్పించుకున్న జిత్తులమారి.

"వస్తున్నాడు నరరూప రాక్షసుడు. కాంట్రాక్టులు రద్దయినా యింకా వీడు అడవుల్ని విడిచి పెట్టడం లేదు మనిషి రక్తం మరిగిన పులిలా" అనుకున్నాడు గుర్నాధం.

"గుర్నాధం వున్నావా. మీ ఆఫీసర్లంతా సిటీలో ఏసీ రూముల్లో, మందూ విందులతో మజా చేస్తుంటే నీవు మాత్రం మండుటెండలో కూడా యీ అడవిని పట్టుకుని విడిచిపెట్టవు ఏం రక్షిద్దామనో?" అన్నాడు భుజంగం వెకిలిగా నవ్వుతూ.

"వృక్షాల్ని మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి సర్. చెట్లను నరికేస్తే సృష్టిలోని సమస్త జీవకోటీ చావాల్సిందే కదా సర్. కామన్ సెన్స్ లేని బుద్ధిహీనులెవరైనా చెట్లపై కత్తి వేస్తారేమోనని కనిపెట్టటమే నా డ్యూటీ కదండీ" అన్నాడు గుర్నాధం.

"ఈ గార్డు వెధవ నే వచ్చిన పని పసిగట్టి ముందరకాళ్ళ బంధం వేస్తున్నాడు. ఇలాంటి నిజాయితీగల వెధవలతో యిదే తలనొప్పి. డబ్బు తినరు. దేనికీ లొంగరు" లోలోన తిట్టుకున్నాడు మనస్సులో. పైకిమాత్రం నవ్వుతూ.

'చూడు గుర్నాధం.. మా అమ్మాయి ముచ్చట పడుతుంటే ఓ అందాల అంతఃపురాన్ని నిర్మిస్తున్నాను. మూడు కోట్లు ఎస్టిమేషన్. అందులో తలుపులూ, ద్వారబందాలూ అన్నీ కళాత్మకంగా అచ్చమైన టేకుతోనే చేయించాలనుకుంటున్నాను. మరి దానికి టేకు కలప కావాలి కదా! ఓ మాంచి ముదురు చెట్టును చూడు పడగొడదాం. వెనక లారీలో నా మనుషులు వస్తున్నారు."

"అంటే ఏర్పాట్లతో వచ్చేశారన్నమాట. ఎంత విశ్వాసమండీ మీకు. మీ స్వాధీనంలో వున్న స్వంత ఆస్తిపై అధికారం చలాయించినట్టు ప్రభుత్వ ఆస్తులపై మీ ఝులుం చెల్లదు సర్."

"తెలుసులేవయ్యా యిది ప్రభుత్వ ఆస్తి అని. ప్రభుత్వం అంటే ఎవరు? ప్రజలే కదా! నేనూ ఆ ప్రజల్లో ఒకడినే కదా! అంటే ఆస్తిలో నాకూ భాగం వుంటుందిగా. నూరు కోట్ల మందిలో నా వాటా కింద ఒక్క మొక్క తీసికెళ్ళటం నేరం కాదు. కాస్సేపు కళ్ళు మూసుకోవటానికి నీకు ఎన్ని వేలు కావాలో అడుగు పడేస్తా. నాకు పని కావటం ముఖ్యం.. మనీ ఎంతైనా.."

"వీలు కాదు. లక్ష యిచ్చినా, ఒక్క చెట్టు కాదు కదా! ఒక్క ఆకు కూడా తీసుకెళ్ళనిచ్చేది లేదు. మీరిక వెళ్ళొచ్చు" అన్నాడు గుర్నాధం.

అంతలో లారీ వచ్చింది. దానిపై పది మంది జనం గొడ్డళ్ళూ, రంపాలతో వున్నారు.

"చూడు గుర్నాధం యీ భుజంగంకి వట్టి చేతులతో వెళ్ళే అలవాటు లేదు. ఎంత కావాలో అడిగి తీసుకుని అడ్డు తప్పుకో. కమాన్ అంకె చెప్పు కేష్ రెడీ"

బ్రీఫ్ కేస్ తెరిచాడు. కళ్ళతో కట్టల్ని చూసైనా కక్కుర్తి పడతాడని.

"భుజంగం గారూ! గడ్డికట్టలు విసరే అలవాటు మీకున్నా తినే అలవాటు నాకు లేదు. మర్యాదగా మీరు వెళ్ళిపోండి లేదా మా ఆఫీసరుగార్ని, పోలీసుల్ని రప్పించాల్సి వస్తుంది. వాళ్ళే చెబుతారు మీకు సరైన సమాధానం"

"పిచ్చివాడా వాళ్ళ నోళ్ళు నోట్ల కట్టలతో ఎప్పుడో మూత పడ్డాయి. నేను ముందు జాగ్రత్తలో పైనుండి క్రిందికి వస్తుంటాను. కనుక నీ సంగతి నీవు చూసుకో. కాళ్ళ దగ్గరకు వచ్చిన లక్ష్మిని కాదనకు. ఎంత యిమ్మంటావ్? మనల్ని పాలించే ముఖ్యమంత్రులూ,

మంత్రులూ కోట్లు కోట్లు కోట్టేసి సింగపూర్‌లో స్టార్ రెస్టారెంట్లు కట్టుకుంటున్నారు. నీవేంటి మడికట్టుకుని కూర్చుంటావ్?"

"ఎవడెలా ఎంత గడ్డి తిన్నాడో చెపుతూ అలాంటి అవినీతిపరుల్ని ఆదర్శంగా తీసుకోమని చెప్పటానికి నీకు సిగ్గులేకపోయినా నేను సిద్ధంగా లేను. ఈ ఘటం యీ జన్మకంతే.."

"అంతేనా? నీవు మారవా? అడ్డు తొలగవా?"

"నా కంఠంలో ప్రాణముండగా అక్రమానికి దారిచ్చేది లేదు"

"అయితే నీ ప్రాణాలు తీసే కలప తీసుకువెళ్తాను"

"బెదిరిస్తున్నావా? సరే చంపు నీవంటి నీచుడికి భయపడి అడవిని అప్పగించటంకన్నా విధి నిర్వహణలో ప్రాణాలు పోవడమే నాకు ఆనందం"

"అంత ముచ్చటగా వుంటే చావు" అంటూ పిస్టల్ తీసి కాల్చాడు. ఒకదాని వెంట ఒకటి రెండు బుల్లెట్లు గుర్నాథం గుండెల్లోకి దూసుకుపోయాయి. వెంటనే మొదలు నరికిన చెట్టులా కూలిపోయాడు.

కొద్ది దూరంలో ఓ చెట్టు వెనక నిలబడి బిక్కుబిక్కుమంటూ భయంతో చూస్తుండిపోయిన రవి అవాక్కయిపోయాడు. 'నాన్నా' అంటూ గుండె పగిలేలా అరవాల్సిన పసివాడు తన అరచేతులతో నోరు నొక్కేసుకున్నాడు. నెమ్మదిగా వాళ్ళ దృష్టిలో పడకుండా యింటికి పరుగు తీశాడు. వాళ్ళ కళ్ళ పడివుంటే పిట్టలా నేల రాలిపోయేవాడే.

❋❋❋

అలా ఆ రోజు పరుగు పరుగున తల్లి దగ్గరకు వెళ్ళి జరిగింది చెప్పటం.. అంతటి దుఃఖాన్ని ఎలా అణచుకుందో తక్షణమే పిల్లాడితో ఊరు దాటిపోవటం జరిగింది. అలా చేసి వుండకపోతే భుజంగం మనుషుల చేతుల్లో తల్లీ కొడుకులు కూడా హతమయ్యేవారే. ఆ రాక్షసుడు అడవిలో గుర్నాథం శవాన్ని బూడిదచేసి హత్యకు ఆనవాళ్ళు లేకుండా చేశాడు. ఆ తర్వాత యింటికి వచ్చి వెతికాడు భార్యాబిడ్డని కూడా చంపేద్దామని.

అలా ప్రాణ గండం నుండి బైటపడిన తల్లీ కొడుకులు చాలా దూరం వచ్చేశారు. యేద్వటానికి స్వేచ్ఛ లభించి కన్నీరు కట్టలు తెంచుకుంది. గోదావరి నది ఒడ్డున కూర్చుని కొడుకుని పట్టుకుని భర్తను తలచుకుంటూ భోరున విలపిస్తున్న సమయాన ఆ దృశ్యం స్నానానికి వచ్చిన ఓ పెద్దాయన దృష్టిలో పడింది. ఆయన హృదయం ద్రవించిపోయింది. చూస్తూ విడిచి వెళ్ళటానికి కాళ్ళాడక దగ్గరగా వెళ్ళి ఓదార్చి విషయం అడిగి తెలుసుకున్నాడు. ఆ స్థితిలో వాళ్ళిద్దరూ ఆత్మహత్యకు సిద్ధపడినా పడవచ్చు అనిపించింది. ఇంటికి తీసుకెళ్ళాడు. ఆశ్రయం కల్పించాడు ధైర్యం చెప్పాడు. ఎవరికీ ఏమీ చెప్పక అజ్ఞాతంగా ఉండమన్నాడు.

## సైఫ్ కాబోయే భార్య!

**భో**టే నవాబ్ సైఫ్ అలీఖాన్ అమృతాసింగ్‌ని వదిలిపెట్టిన దగ్గర నుంచి ఓ ఇటలీ అమ్మాయిని చేసుకోబోతున్నాడంటూ వస్తున్న పుకార్లు నిజమేనట! ఈ ఇటలీ భామ పేరు రోసా. ఇటీవల కలకత్తాకి షూటింగ్‌కోసం వెళ్ళిన సైఫ్ దగ్గరకి ఈవిడగారు రావడం, తన కాబోయే భార్యంటూ సైఫ్ అతని స్నేహితులకి పరిచయం చేయడం జరిగిందట. అంతేకాదు ఓ రోజు షూటింగ్ ఎగేసి మరీ ఈవిడగారిని కలకత్తా అంతా తిప్పి ఆమెను ప్రసన్నం చేసుకున్నాడట!



శారదమ్మ దుఃఖాన్నంతా కడుపులో దాచుకుంటూ పిల్లాడిని ఓదార్చుతూ అతడి దృష్టిని చదువుపైకి మళ్లించే ప్రయత్నం చేయసాగింది.

ఆమెకు చేతనైన వంట పనినే జీవితానికి ఆధారంగా చేసుకుంది. నలుగురికి వంట చేసి పెడుతూ వుండేది. క్రమంగా పదిమందికి వండిపెట్టాల్సిన పని కలిగింది. మంచి పేరు వచ్చింది. రుచికి శుచికి జనం ఆకర్షితులై వచ్చేవారి సంఖ్య పెరిగి చిన్న మెస్‌గా ఎదిగింది. సహాయంగా మనుషుల్ని పెట్టుకుని నడుపుకొస్తోంది శారదమ్మ.

ఆదాయం బాగా వుంటున్న కారణంగా రవి చదువుకూడా సాగుతోంది. తల్లి పడుతున్న కష్టాల్ని చూస్తున్న రవి శ్రద్ధగా చదువుతూ వచ్చాడు.

అలా డిగ్రీ అందుకున్నాడు. ఉద్యోగ ప్రయత్నాలు ప్రారంభించాడు రవి. ఎప్పుడో పసితనంలో చూసిన తండ్రి హత్యా సంఘటన కాలక్రమేణా మర్చిపోయి వుంటాడు. ఇక తనూ ఎన్నడూ గుర్తు చేయకూడదు అనుకుంది. ప్రతీకార ప్రయత్నాలు చేస్తే బంగారం లాంటి భవిష్యత్ పాడవుతుందనే భయం వుంది.

ఎందుకైనా మంచిది మంచి పిల్లను చూసి పెళ్ళి చేసేస్తే యిక ఎలాంటి ప్రమాదం వుండదని ఆ ప్రయత్నాలు ప్రారంభించింది.

నిజానికి రవి గతాన్ని మర్చిపోలేదు. పగ, వయస్సుతోపాటె పెరుగుతూ వచ్చింది. తల్లికి మాత్రం తెలియనివ్వలేదు. ఇప్పుడు తనకు తగిన వయస్సు వచ్చింది. చక్కని పథకాన్ని రూపొందించుకున్నాడు. ముహూర్తాన్ని నిర్ణయించాడు. బయలుదేరాడు. తనే స్వయంగా భుజంగం గుండెల్లో కత్తి దించి చంపాలన్నది అతడి ఆకాంక్ష. ఆ పని సాక్ష్యాధారాలు లేకుండా ఎలా చేయాలో బాగా ఆలోచించుకున్నాడు.

ఆయుధంతోసహా బయలుదేరాడు. తల్లితో ఇంటర్వ్యూకని చెప్పాడు.

❋❋❋

రైలు ఆగటంతో రవి జ్ఞాపకాల నుంచి బైటపడ్డాడు. తను దిగాల్సిన స్టేషన్ అదే. దిగి పరిసరాల్ని పరిశీలించి చూశాడు. ఎంతో మారింది. మారంది అతడిలోని పగ. ఆనాడు తల్లితో రైలు ఎక్కినప్పుడు ఎంత పగా ప్రతీకారేచ్ఛ వుందో ఈనాటికీ అది అలాగే వుంది పెరుగుతూ.

ఓసారి తన బెల్టుతో వున్న కైజారుని తడిమి చూసుకున్నాడు.

ఊళ్ళోకి నడక ప్రారంభించాడు. నడవాలని అనిపించింది.

కార్యక్రమాన్ని ఎలా అమలుపర్చాలో నెమరు వేసుకుంటున్నాడు నడుస్తూ.

తను భారతీయుడు సినిమాని చాలాసార్లు చూశాడు. అందులో వృద్ధ కమలహాసన్ హత్యలు చేసిన తీరు గుర్తు చేసుకున్నాడు.

ఆలోచనలతో నడుస్తుంటే కాలం దూరం తెలియటం లేదు. అలా మూడు కిలోమీటర్లు నడిచి ఊళ్ళో కాలుపెట్టాడు.

నిజానికి తను బాల్యంలో ఆనందంగా ఆడి పాడిన ఊరు. హృదయం ఎంతో పొంగి పోవాలి. కానీ తన తండ్రిని దూరం చేసిన భుజంగం రూపం కళ్ళముందు నిల్చి గుండె పగతో రగిలిపోసాగింది. అది ఆ దుష్టుడు చావు తర్వాతగాని చల్లారదు.

కోటను చేరుకున్నాడు. మైసూర్ పేలస్‌లా పెద్ద భవంతి. చుట్టూ తోట. గన్‌మెన్‌తో, రేసు కుక్కలతో ఎప్పుడూ ఎంతో హడావిడిగా వుండే ఆ భవంతి ఎందుకంత నిశ్శబ్దంగా కళా హీనంగా పాడుపడిన భవనంలా ఎందుకుందో రవికి అర్థంకాలేదు. ముఖ్యంగా జనం మందీ మార్బలం ఎవరూ కనిపించటం లేదు. రవికి అంతా ఆశ్చర్యంగా వుంది.

భవంతి దగ్గరకెళ్ళాడు. కాపలా తాత శిల్పం దగ్గరే ఓతాత కూర్చుని చుట్ట కాల్చు కుంటున్నాడు. ఎనభై యేళ్ళుంటాయి. బుర్ర మీసాలు, తలపాగా ఓ చేతికర్ర అచ్చు తనూ బొమ్మలానే వున్నాడు.

భయంకరమైన నిశ్శబ్దం.

రవి అతడి దగ్గరగా వెళ్ళాడు. అతనికి ఆ వయస్సులో వినిపించకపోవచ్చు అనిపించి

"తాతా!" అని పిల్చాడు గట్టిగా.

"ఎవరూ? ఎవరు నాయనా నీవు?" రవి ముఖంలోకి తలెత్తి చూస్తూ అన్నాడు.

"తాతా ఇది కాంట్రాక్టరు భుజంగంగారి బంగ్లాయే కదూ!"

"అవును ఆయనగారిదే!"

"ఆయన యిక్కడ వుండటం లేదా!"

"ఎవరన్నారు అలాని. ఇక్కడే వున్నారు"

## సింగిల్ పేజీ కథలకు ఆహ్వానం

**'ప్రియదత్త'** సకుటుంబ సచిత్ర వార పత్రికలో సింగిల్ పేజీ కథలు ప్రచురణార్థం రచయిత(త్రు)లకు ఆహ్వానం పలుకు తున్నాం. సింగిల్ పేజీ కథలు పంపేవారు ఈ క్రింది సూచనలు గమనింప కోరతాము.

☆ కథ అర ఠావు సైజులో 3 పేజీలు మించరాదు.

☆ పేజీకి ఒక వైపు మాత్రమే రాయాలి.

☆ కథ తమ స్వీయ రచన అని, అముద్రితమని, హామీ పత్రాన్ని విధిగా జతపరచాలి.

☆ కథ చివరిభాగంలో, చిరునామాను వ్రాయాలి.

☆ కథలను త్రిప్పి పంపగోరువారు తగి నన్ని స్టాంపులంటించిన స్వంత చిరునామా గల కవరును జతపరచాలి. - ఎడిటర్

అన్నాడు తాత.

"అబ్బే ఎవరూ అనలేదు. నాకే అనుమానం వచ్చింది. దొరగారు వుంటే నౌకర్లూ కాపలాజనం వచ్చేవాళ్ళూ వెళ్ళే వాళ్ళతో భవంతి కళకళలాడుతూ వుండాలిగా మరి ఎవరూ కనపడరేం?"

"అదా బాబూ! నీ అనుమానం. ఇక్కడ ఆయన బంధుజనం ఎవరూ వుండటం లేదు. అంతా హైదరాబాదు వెళ్ళిపోయారు. ఇక్కడ పెద్దాయన ఒక్కడే వుంటున్నారు."

"అదేమిటి? ఎందుకని?" రవి వెంటనే ప్రశ్నించాడు.

"అదంతా పెద్ద కథలే. ఇంతకీ నీవెవరవ్? ఎందుకొచ్చావ్?

"భుజంగాన్ని చంపటానికి. ఒకప్పుడు వాడు మా నాన్నని నా కళ్ళ ముందే చంపాడు. అందుకని కక్ష తీర్చుకోటానికి వచ్చా" అందామనుకున్నాడు. ఆ మాటల్ని నోటిలోనే అణుచుకుని,

"ఊరికే ఓసారి చూచి పోదామని వచ్చా. ఈయన మా నాన్నకి స్నేహితుడులే" అన్నాడు.

"అట్టాగా అయితే పైకెళ్ళు మేడపైన గదిలో వున్నారు దొరగారు" అన్నాడు తాత.

రవి మేడమీదికి బయలుదేరాడు. మేడ మెట్లు ఎక్కుతూ కత్తి పిడిపై పిడికిలి బిగిం చాడు. ఆనాడు రక్తపు మడుగులో చావు బతుకుల మధ్య చివరిసారిగా "బాబూ రవీ!" అన్న తండ్రి చివరి పిలుపు వినిపించినట్ట యింది.

పగ పెల్లుబికింది. పిడికిలి బిగుసుకుంది.

కాలితో భుజంగం వున్న గది తలుపులు నెట్టాడు. తెరుచుకున్నాయి తలుపులు.

అంతే మంచంపై కనిపించిన భుజంగాన్ని చూస్తూ అచేతనంగా నిలబడిపోయాడు.


"ఆనాడు తన తండ్రిపై నాగుపాములా లేచిన భుజంగం ఇతడేనా?" అనుకున్నాడు.

చిక్కి శల్యమై శవంలా కదలిక లేక అస్థిపంజరంలా అవసానదశలో వున్నాడు. "ప్రాణం పోయిందా?" అనిపిస్తోంది చూస్తుంటే.

భుజంగం అలికిడి విని "ఎవరూ ధర్మ న్నేనా" అన్నాడు. ఆ స్వరం హీనంగా లోయ లోంచి వచ్చినట్టుంది. రవికి సమాధానంగా ఏం చెప్పాలో తెలియలేదు.

"ఈ జీవశ్శవాన్ని ఒక్క చుక్క రక్తం కూడా లేని ఓ తోలు తిత్తిని నేను కత్తితో ఎలా పొడవాలి. కొన ఊపిరితో వున్న వీడి ఊపిరి తీయటం అంటే చచ్చిన పాముని చంపటమే అవుతుంది" అనుకున్నాడు మనసులో.

కడు దయనీయ స్థితిలో రోడ్డు పక్కన పడి వున్న అనాథ శవంలా వున్న భుజంగాన్ని చూస్తుంటే కొద్దిక్షణాల వరకూ రవిలో సెగలు కక్కిన పగ ఆవిరైపోయింది. నేను హత్య చేయ డానికి వచ్చింది ఈనాడో రేపో చావటానికి సిద్ధంగా వున్న యీ మృతకళేబరాన్నా? కనీసం కసితీరా తిట్టి వెళ్దామన్నా వినగలిగే స్థితిలో లేదు అనిపించింది. చూస్తూ మౌనంగా వుండి పోయాడు.



"ధర్మన్నా వచ్చి మాటాడవే, నీకూ నాపై అసహ్యం పుట్టి వుంటుంది. యీ పాడు ప్రేణాలు నన్ను వదలకుండా పీడిస్తున్నాయి. ఏదైనా విషమిచ్చి పుణ్యం కట్టుకో ధర్మన్నా, యిక బతకాలని లేదు" అన్నాడు భుజంగం.

ఆయాసం దగ్గు తెరలు మధ్య ఒక్కోమాటా అతికష్టంగా బైటపడ్డాయి. చూపు లేదు. కళ్ళు తెరవలేకపోతున్నాడు.

అంత దుర్మార్గుడిపైనా రవికి జాలి కలిగింది.

"మరణశిక్ష కన్నా కఠినమైన శిక్షే అనుభవిస్తున్నాడు చాలు" అనిపించింది.

నిశ్శబ్దంగా కదిలి వచ్చేశాడు రవి.

తిరిగి తాత దగ్గరకు వచ్చి కూర్చున్నాడు. తాతకి ఎనభై యేళ్ళు వుండొచ్చు. అయినా యింకా చక్కగా చూడగలుగుతున్నాడు. గట్టిగా మాట్లాడగలుగుతున్నాడు.

రవిని చూస్తూ "దొరగారితో మాట్లాడి వచ్చేవా బాబూ!" అన్నాడు.

"అది సరేగానీ తాతా! భుజంగం కోట్లు సంపాదించాడంటారు మరి దిక్కులేనివాడిలా బిక్కుబిక్కుమంటూ ఒక్కడే అలా పడున్నాడేమిటి? అంతా ఏమయ్యారు?" అనుమానం తీర్చుకుందుకు అడిగాడు రవి.

"చేసిన పాపాలకి సిచ్చ అనుబగించాలిగా బాబూ! ఎన్ని పేణాలు తీశాడో, ఎన్ని కాపరాల్ని కన్నీటిపాలు చేశాడో ఆటి పలితమే బాబూ చావుకి ఎదురు చూత్తూ పలకరించే దిక్కులేక అలా పడున్నాడు. డబ్బు చిమ్మి కోర్టుల కళ్ళను కప్ప గలిగాడు. కానీ దేవుణ్ణి మాయ చేయలేకపోయాడు" అని ఆగిపోయాడు తాత.

"రోగం వచ్చి మంచాన పడితే కొడుకులూ కోడళ్ళూ భార్యా ఎవరూ దగ్గర లేకుండా అంతా ఏమైపోయారు?"

"ఎవరున్నారు దగ్గరుండటానికి? ఈయన కడుపున పుట్టిన పాపానికి వున్న ఒక్కగానొక్క కొడుకూ కారు పెమాదంలో పోయాడు. ఆ కోడలు అయినకాడకి ఆస్తినంతా తన పేర రాయించుకుని అమ్మి సొమ్ము చేసుకుని ఛీకొట్టి పోయింది తన పిల్లలతో అమ్మగారింటికి. ఈయనగారికొచ్చింది సిన్న రోగం కాదంట బాబూ.. ఇంకా మందు కనిపెట్టని రోగమంట. చావటం ఖాయమంట ఈయాలో రేపో" అన్నాడు తాత.

"మరి నీవు మాత్రం ఎందుకు ఈ దుర్మార్గుడికి సేవలు చేయటం? డబ్బులు కోసమా?"

"కాదు బాబూ! జాలేసి. మాది యాభై ఏళ్ళ బందం. మా కుటుంబమంతా యీయన కమతంలోనే ఊడిగం చేత్తూ బతుకుతూ వచ్చాం. ఆయన ఉప్పు తిన్నాం. అందుకే కనిపెట్టుకు వుంటున్నా. ఆ పేణం గుటుక్కుమంటే నా కొడుకుల చేతే బూడిద చేసి నా గూడికి పోతా. అప్పుడుగాని రాదు కోడలు ఈ కొంప అమ్ముకోటానికి. ఎలా బతికాడో మారాజులాగా ఎంతోమంది పెద్ద పెద్దోళ్ళు వచ్చేవోరు ఎన్నో కోళ్ళూ పక్షులూ తెగేవి రోజూ. రాజబోజనాలు పెట్టేవాడు. కారులు బారులు తీరేవి ఇంటి ముందు. ఈ రోజు ఒక్కడూ రావటం లేదు పలకరించటానికి. అదే నాతో చెప్పుకుని ఏడుత్తాడు"

"తాతా! నే వెళ్తున్నాను యిది వుంచు" అని వంద నోటు యివ్వబోయాడు.

"ఏమిటి బాబూ! డబ్బా! ఎందుకు?"

"ఏమైనా పళ్ళూ అవీ కొని యిద్దరూ తింటారని"

"ఎందుకు నాయనా వద్దు. అయనకా తినే దశ దాటిపోయింది. ఇక నాకు సద్దన్నం.. అదీ జొన్న కూడు తప్ప.. పళ్ళూ పలాలు తినే అలవాటు లేదు. కావలసినయి నా కొడుకులు పెడతారు బాబూ! వద్దులే వెళ్ళిరా బాబూ" అన్నాడు.


రవికి ఆశ్చర్యం వేసింది. అంత పేదరికంలో వున్నా వంద రూపాయిల్ని సైతం వద్దన్నాడంటే అతడు భుజంగానికి సేవ చేస్తున్నది కేవలం స్నేహబంధం కారణం చేతని అర్థమైంది. తాతలోని మానవతకి ముగ్ధుడయ్యాడు. పైగా భుజంగం పరమ దుర్మార్గుడని తెలిసీ విడిచిపోలేదు. చివరి క్షణాల్లో ఏకైక దిక్కయ్యాడు నిజమైన మనిషిగా..

ఈ తాతకి చేయెత్తి నమస్కరించవచ్చు అనుకున్నాడు. తాతకి చెప్పి బయలుదేరాడు. తన కథ తాతకి చెపుదామా అనుకునే మానేశాడు.

రైలు బ్రిడ్జి మీంచి వెళుతుండగా కత్తిని గోదావరిలో పడేశాడు. ఎన్నో ఏళ్ళుగా తన గుండెల్లో గూడు కట్టుకుని వున్న పగంతా పొగ మంచులా కరిగిపోయి హృదయం తేలిక పడింది. ఇప్పుడెంతో హాయిగా వుంది మనస్సుకి.

"గాడీజ్ గ్రేట్" అనుకున్నాడు. ❋

## నవ్వులు రువ్వే గువ్వ



**నవ్వుతోంది ఆమె**
**స్నిగ్ధంగా ముగ్ధంగా**
**సన్నజాజిలా సిరిమల్లెలా**
**అర్థముంది మోమున హాసానికి**
**కబురందింది అతనొస్తున్నాడని**
**పక్షం క్రితం పడవతో**
**సముద్రంలోకెళ్ళిన స్వామికోసం**
**చకోరంలా నిరీక్షిస్తున్న**
**ఆమె కళ్ళలో ఒక వినూత్న వెలుగు**
**సిగ్గుమొగ్గలై బుగ్గలు ఎరుపెక్కి**
**ఒళ్ళు పులకరిస్తున్న వేళ**
**హృదయవీణియపై సన్నటి పాట**
**వస్తాడు నా రాజు ఈ రోజు**
**అరకోడి కొయ్యనా?**
**వేడి వేడి పకోడి చెయ్యనా?**
**ఏదేదో చెయ్యాలన్న వింత ఆరాటం**
**ఎంచక్కా సింగారానికై ఉబలాటం**
**మరోసారి తానమాడి సక్కటి సీరకట్టి**
**పొడరద్ది బొట్టు నుదుటున పెట్టి**
**ఎదురెళ్ళి బావను తీసుకురానా**
**ఇంటికి?**
**గూడెపోళ్ళు గుసగుసలాడితే ఆడనీ**
**అమ్మలక్కలు గుమిగూడి చూస్తే**
**చూడనీ**
**నవ్విపోదురు గాక నాకేమి సిగ్గు**
**నా యింట వేస్తాను ముత్యాల ముగ్గు**
**అని ఒయ్యారాలు ఒలికిస్తోన్న**
**యువతి**
**ఆత్మీయతకు అనురాగానికి**
**ప్రతిరూపం**
**గిరిజన సంస్కృతికి ఒక మణిదీపం**

**- గుండాన జోగారావు**